సాక్షి
నారాయణపేట
ఆదివారం । 19 । నవంబర్ । 2023



అగ్రనేతలొస్తున్నారు..

- వరుస సభలతో పాలమూరులో రాజకీయ వేడి
- నేడు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రాక
- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో సభలు
- ఇదే రోజు 'పేట'కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా..
- రేపు లేదంటే 22న అచ్చంపేటకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

- వివరాలు 10లో..





గద్వాలలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, పక్కన ఎంపీ లక్ష్మణ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థులు శివారెడ్డి, రాజగోపాల్



ప్రాజెక్టులను గాలికి వదిలేశారు

గద్వాల బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

- మేం అధికారంలోకి వస్తే 'పాలమూరు' పూర్తిచేస్తాం
- జోగుళాంబ ఆలయ అభివృద్ధికి కృషి
- వాల్మీకుల న్యాయమైన కోరిక నెరవేరుస్తాం
- హామీలు విస్మరించిన సీఎం కేసీఆర్

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్/ గద్వాల రూరల్: 'నేను ఎంతో అదృష్టవంతున్ని.. జోగుళాంబ శక్తిపీఠం, బీచుపల్లి ఆంజనేయస్వామి, మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మలకు నమస్కరిస్తూ నా ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నా..' అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. జోగుళాంబ ఆలయ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం రూ.70 కోట్ల నిధులు మంజూరు చేసింది. కానీ, ఆలయ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి కేవలం రూ.20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మిగతా రూ.80 కోట్లతో ఎంతో అద్భుతంగా జోగుళాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లాకేంద్రంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గద్వాలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు గుర్రంగడ్డ బ్రిడ్జి, గట్టు ఎత్తిపోతల పథకం పూర్తి చేయలేదన్నారు. అదేవిధంగా గద్వాల నుంచి బీరెల్లి వరకు కృష్ణా నదిపై వంతెన నిర్మిస్తామని చెప్పి మర్చిపోయారని ఆరోపించారు. గద్వాల పట్టణంలో 500 డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని, గద్వాలలో చేనేత కార్మికుల కోసం నిర్మిస్తానన్న హ్యాండ్‌లూం వీవర్స్ పార్కుకు శంకుస్థాపన చేసి వదిలేశారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దీంతో పాటు పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతలు, జూరాల ప్రాజెక్టును సైతం అసంపూర్తిగానే గాలికి వదిలేశారని విమర్శించారు. గద్వాలలో వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని చెప్పిన సీఎం కేసీఆర్ ఆ తర్వాత హామీని పూర్తిగా విస్మరించారని, రైతులకు కనీస హక్కులు ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కారు వస్తే వాల్మీకి బోయల ఎస్టీ జాబితా అంశాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను, చేనేత హ్యాండ్‌లూం పార్కును పూర్తిస్థాయిలో చేపడతామని హామీ ఇచ్చారు.

గద్వాల అభివృద్ధికి తోడ్పాటు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి రావడమే లక్ష్యంగా సాధ్యపడని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి బోయ శివారెడ్డి అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఒకే గూటి పక్షులని, కాంగ్రెస్ అభ్యర్థి జెడ్పీ చైర్‌పర్సన్ నాలుగేళ్లపాటు అధికార పార్టీలో ఉండి గద్వాలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. ఈ ఇద్దరు దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేయరని అన్నారు. ప్రజలు స్థానికుడిని, బీసీ వర్గానికి చెందిన తనకు ఓటేసి గెలిపిస్తే అయిదేళ్లపాటు మీ మధ్యలో ఉంటూ గద్వాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.



విజయ సంకల్ప సభకు హాజరైన కార్యకర్తలు

పేదల ఆదరాభిమానాలతో..




కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి గద్వాల డీకే బంగ్లాను కూలగొడతాం.. పడగొడతామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని, బంగ్లాను కూలగొట్టడం.. పడగొట్టడం ఎవరికీ సాధ్యం కాదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల ప్రేమ, ఆదరణ, అభిమానాలతో బంగ్లా పునాదులు నిర్మాణం అయ్యాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ అభ్యర్థిని సీఎం చేస్తామని హామీ ఇచ్చామని, ఆ క్రమంలోనే గద్వాలలో తాను బీసీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇస్తూ స్థానికుడైన బోయ శివారెడ్డిని బీజేపీ నుంచి బరిలో నిలబెట్టామని వివరించారు. డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్న వారు గద్వాలను ఏం అభివృద్ధి చేస్తారు? సీడ్ మాఫియాతో కలిసి గద్వాలను అమ్మేస్తారని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీకి గద్వాలలో స్థానికుడైన ఒక్క బీసీ అభ్యర్థి దొరక్కపోవడం విచాకరమన్నారు. గడిచిన బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ల్యాండ్, శాండ్, సీడ్ మాఫియా రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. పేదలను దోపిడీకి గురి చేస్తున్నారని, గతంలో తాను పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను లాక్కొని రోడ్డున పడేశారని విమర్శించారు. తన హయాంలో నెట్టెంపాడు ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయితే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తట్టెడు మట్టి కూడా తీయలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం దోపిడీ చేస్తూ.. ప్రతి పథకంలోనూ అవినీతికి పాల్పడిందని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట సాధించుకున్న తెలంగాణలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కేసీఆర్ సర్కారు విఫలమైందన్నారు. అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే నరేంద్రమోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

చేరి.. చేజారి!

'హస్తం'లో తారుమారు రాజకీయం

- పార్టీలో చేరిన నాయకులకు దక్కని ప్రాధాన్యం
- అభ్యర్థులు, బంధు వర్గ నేతల ఏకపక్ష పోకడలతో దూరం
- గద్వాల కాంగ్రెస్‌లో చేజారుతున్న నాయకులు
- మహబూబ్‌నగర్, కొల్లాపూర్, దేవరకద్రలో సైతం..
- ఫలిస్తున్న గు'లాబీ'యింగ్.. ఘర్‌వాపసీతో బీఆర్ఎస్‌లో జోష్



సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: పాలమూరు వ్యాప్తంగా 'హస్తం'లో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. తారుమారు రాజకీయాల పరంపర ప్రధాన పార్టీలన్నింటిలోనూ కొనసాగుతున్నప్పటికీ.. కాంగ్రెస్‌లో చేరినవారు పెద్దమొత్తంలో జారుకుంటుండడం ఆ పార్టీ పెద్దలతో పాటు కేడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కాంగ్రెస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారిన క్రమంలో పక్క రాష్ట్రం కర్ణాటకలో ఆ పార్టీ అధికారంలోకి రావడం.. సుమారు నెల క్రితం పెద్ద ఎత్తున ముఖ్య నేతల చేరికలు జరగడం ఊపిరి పోశాయి. ఆ తర్వాత ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పట్టణ, మండల, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో 'చేయి' అందుకోగా.. అభ్యర్థులు రేసులోకి వచ్చారు. కానీ ఆ చేరికల ముఖచిత్రం ఉదయం, సాయంత్రానికి లేదంటే నాలుగైదు రోజుల్లోనే మారుతుండడం ఆ పార్టీలో కల్లోలం రేపుతోంది. ప్రధానంగా గద్వాలకు సంబంధించి కాంగ్రెస్‌లో చేరినట్లే చేరి చేజారుతుండడంతో పాటు ఇతర నియోజకవర్గాల్లోనూ ఇలాంటి పరిస్థితులే ఉండడం ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు ఏ ఒక్క చిన్న అవకాశాన్ని సైతం వదులుకోకుండా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్‌లోని అసంతృప్తి నాయకులు బీఆర్ఎస్ చెంతకు చేరుతుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

కాంగ్రెస్‌కు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ఇతర పార్టీలకు చెందిన చాలామంది నాయకులు, కార్యకర్తలు వచ్చి చేరుతున్నారు. ఆ తర్వాత వారం తిరక్కముందే తిరుగుటపా కడుతున్నారు. పార్టీలో చేర్పించుకునే సమయంలోనే నేతలు ఆసక్తి చూపుతుండడం.. అనంతరం వారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో వారు తిరిగి వెళ్తున్నారు. ఇది పార్టీకి నష్టం కలిగిస్తుంది. పార్టీలో ముఖ్య నేత బంధువులు, ప్రధాన నాయకుల ఏకపక్ష ధోరణే ఇందుకు కారణం.

..ఇది గద్వాలలో అత్యధిక ఓటర్లు కలిగిన సామాజిక వర్గానికి చెందిన ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడి ఆవేదన ఇది. ఆయన చెబుతున్నటువంటి పరిస్థితి ఈ ఒక్క నియోజకవర్గంలోనే కాదు.. మహబూబ్‌నగర్, కొల్లాపూర్, దేవరకద్రలోనూ ఉంది. దీనిపై పార్టీ కేడర్‌లో ఇప్పటికే చర్చ జరుగుతుండగా.. ఈ పరిణామాలు ఎటువైపు దారితీస్తాయోననే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది.

ముఖ్యనాయకుల జంప్‌తో తొలి షాక్..

గద్వాలలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత గులాబీని వీడి చేయి అందుకున్న తర్వాత వివిధ మండలాలు, గ్రామాల్లో అధికార పార్టీ బీఆర్ఎస్‌తో పాటు బీజేపీ నుంచి పెద్ద ఎత్తున చేరికలకు తెరలేపారు. డీసీసీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుర్వ విజయ్‌కుమార్ తదితర నేతలు సరితతో పాటు ఆమె భర్త తిరుపతయ్య రాకను వ్యతిరేకించారు. పార్టీ అధిష్టానం కూడా ఆమె వైపే మొగ్గు చూపి.. అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ పటేల్ ప్రభాకర్‌రెడ్డి, కుర్వ విజయ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరగా.. హస్తానికి షాక్ తగిలినట్లయింది. మరోవైపు ఇటీవల పార్టీలో చేరిన వారు సైతం అధిక సంఖ్యలో ఘర్‌వాపసీ పడుతుండడం పార్టీకి మైనస్‌గా మారుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్య నేతలు వారి బంధువులు, తమ వర్గానికి మాత్రమే పెద్దపీట వేయడం, సీనియర్లు, పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో వారు చేజారిపోతున్నట్లు సమాచారం. ఇది గెలుపోటములపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నేతలు ఈ అంశాన్ని పార్టీ పరిశీలకులతో పాటు కర్ణాటకలో ఉన్న ముఖ్యనేతల దృష్టికి సైతం తీసుకెళ్లినట్లు సమాచారం.

కొల్లాపూర్‌లోనూ 'హస్త'వ్యస్తం

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌ను లుకలుకలు పీడిస్తున్నాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పార్టీలో చేరిన క్రమంలోనే చింతలపల్లి జగదీశ్వర్‌రావు, ఆయన అనుచరులు వ్యతిరేకగళం వినిపించారు. జూపల్లికి అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత జగదీశ్వర్‌రావు పార్టీని వీడి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి దిగి బుజ్జగించగా మళ్లీ హస్తం గూటికి చేరారు. కానీ.. కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన జగదీశ్వర్‌రావు ఆయన తరఫున నామమాత్రంగానే ప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకు ఒకటి, రెండు రోజులు మాత్రమే నియోజకవర్గంలో ఉన్నారు. ఈ క్రమంలో చింతలపల్లి అనుచరులు పెద్ద మొత్తంలో బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో కారెక్కడం హస్తానికి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. మరోవైపు కాంగ్రెస్ ఊపులో వివిధ పార్టీల నుంచి చేయి అందుకున్న వారు సైతం తిరిగి సొంత గూటికో, ఇతర పార్టీలోకి చేరుతున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోందోననే ఆందోళన పార్టీ శ్రేణుల్లో నెలకొంది.



బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ సరళమ్మజాన్‌మక్బుల్



తిరిగి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ సరళమ్మజాన్‌మక్బుల్

పలు ఉదాహరణలు..

- గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి మండల పరిధిలోని సోంపురం గ్రామానికి చెందిన లక్ష్మయ్య, ఆంజనేయులు, దుబ్బయ్య, కృష్ణయ్య ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు.
- గత మున్సిపల్ ఎన్నికల్లో ఏడో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయిన చాకలి నర్సింహులు 15 రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత సొంత గూడు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అక్కడి నాయకుల అహంకార ధోరణి, అవమానించేలా విస్మరిస్తున్న తీరును ఎండగట్టారు.
- మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం కిష్టంపల్లిగేట్ తండాలో బీఆర్ఎస్‌కు చెందిన వార్డు సభ్యులు కె.రవీందర్, బోయినిఅంజి, కె.వెంకటయ్య, గోపాల్, మేఘ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, బుడ్డ నాయక్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత వారు మళ్లీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాయమాటలతో, తప్పుడు వాగ్దానాలతో తమను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మోసం చేశారని వ్యాఖ్యానించడం చర్చనీయాంశమైంది.
- కొల్లాపూర్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్ కొంత కాలం క్రితం జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు. ఈ క్రమంలో ఆయన జూపల్లి మాయమాటలు నమ్మొద్దని, ఆయన నిజస్వరూపం తెలుసుకోవాలని మాట్లాడడం నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది.
- దేవరకద్ర కాంగ్రెస్‌లో జి.మధుసూదన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ పీసీసీ నాయకుడు ప్రదీప్‌కుమార్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా కొండా ప్రశాంత్‌రెడ్డి బీజేపీలో చేరి బరిలో నిలిచారు. ఇద్దరూ కాంగ్రెస్‌ను వీడడం పెద్ద దెబ్బ కాగా.. పార్టీలో చేరిన వారు సైతం చేజారుతుండడంతో ఆ పార్టీ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

న్యూస్‌రీల్

బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

నారాయణపేట: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రచార సభకు ఆదివారం రానున్నారు. దీంతో శనివారం మినీ స్టేడియం గ్రౌండ్‌లో బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి మీటింగ్ స్థలం వరకు వీవీపీ రూట్ బందోబస్తు ఏర్పాటు, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. సభా స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. సీఐ రవి బాబు, ఎస్‌ఐ విజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, పార్టీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు, రఘువీర్ యాదవ్, రఘురామయ్యగౌడ్ ఉన్నారు.

సీఎం సభా స్థలం పరిశీలన

కోస్గి: ఈ నెల 22న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోస్గిలో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన భద్రత ఏర్పాట్లను శనివారం ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించారు. సభకు సంబంధించిన సభాస్థలం, గ్యాలరీల ఏర్పాటు, పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ కేడ్స్, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఇందులో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ జనార్దన్, ఎస్సై శ్రీనివాసులు ఉన్నారు.

స్వర్ణాలంకరణలో.. కురుమూర్తిరాయుడు



అమ్మాపురంలోని కాంచనగుహలో కొలువుదీరిన కురుమూర్తిస్వామి స్వర్ణాలంకరణతో కాంతులీనాడు. స్వామివారికి ముక్కెర వంశీయులు బహూకరించిన కిరీటం, హస్తాలు, పాదుకలు, కోర మీసాలు, కెంపు, ముత్యాల హారం, కనకహారాలు తదితర ఆభరణాలను శనివారం అలంకారోత్సవంలో భాగంగా అలంకరించారు. బంగారు ఆభరణాల అలంకరణతో స్వామివారు దేదీప్యమానంగా వెలుగొందారు.

- చిన్నచింతకుంట

రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



మక్తల్‌లో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు బీపీ చౌహాన్

మక్తల్: అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎం, వీవీ ప్యాట్ల రెండో రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసిన్నట్లు ఎన్నికల పరిశీలకుడు బీపీచౌహాన్ అన్నారు. శనివారం మక్తల్‌లో ఎన్నికల కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ యంత్రాలకు సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి వివరించారు. నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌లకుగాను బ్యాలెట్ యూనిట్లు 355, కంట్రోల్ యూనిట్లు 355, వీవీ ప్యాట్లు 397 ఉన్నాయని అన్నారు. 8 మంది ఆయా పార్టీల అభ్యర్థులు, నలుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో అందరు తమకు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకోయ శ్రీహర్ష, ఆదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, తహసీల్దార్ సువర్ణరాజు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను మోసం చేశారు..

కోస్గి: దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగా వాడుకొని మోసం చేసిందని, కాంగ్రెస్ పాలనలో ముదిరాజులు ఎలాంటి అభ్యున్నతికి నోచుకోలేదని మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఏబీకే ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వా త కేసీఆర్ ప్రభుత్వం ముదిరాజుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ఆదుకుందన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పే మాయమాటలు నమ్మకుండా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థిని రెండోసారి గెలిపించాలని సూచించారు. మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకులు కిషన్ రావు, బాబా ఫజీయోద్దీన్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఏఈపై సస్పెన్షన్ వేటు

నారాయణపేట: ఎన్నికల విధులలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇరిగేషన్ ఏఈ ఆంజనేయులు సస్పెండ్ చేస్తున్నట్లు మక్తల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇరిగేషన్ క్యాడ్ నందిమల్ల ఆఫ్ పెబ్బేర్ డివిజన్‌లో పనిచేస్తున్న ఆంజనేయులు ఎస్ఎస్‌టీ టీం లీడర్ నంబర్ 6గా అమరిచింత, ఆత్మకూర్‌లో ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉండగా.. నిర్లక్ష్యం వహించినందున సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి



తరగతి గదిని పరిశీలిస్తున్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్

మరికల్: ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ అన్నారు. మరికల్ మండలంలోని గాజులయ్యతండా, ఎక్లాస్‌పూర్ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు పాఠశాల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ జాలి ఫోనిక్స్ అమలు పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయడంలో ఉపాధ్యాయులు తమవంతు కృషి చేసి వారిలో దాగిన ప్రతిభను బయటకు తీసేందుకు ప్రయత్నించాలన్నారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలను పరిశీలించారు. ప్లానింగ్ జిల్లా ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నాగర్జునరెడ్డి, సీఆర్‌పీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివరాల నమోదులో తప్పులకు తావివ్వొద్దు



మాగనూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ మహ్మద్ అబ్దుల్ గని

నారాయణపేటరూరల్/మాగనూర్/కృష్ణా: విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశంలో తప్పులకు అవకాశం ఉండరాదని, ప్రతి ఒక్కరు క్షుణంగా అడ్మిషన్ రికార్డును ఆధారం చేసుకుని విద్యార్థుల వివరాలు పూర్తి చేయాలని డీఈఓ ఎండీ అబ్దుల్ ఘనీ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల టెన్త్ విద్యార్థుల నామినల్‌రోల్స్ పూర్తిచేసే కార్యక్రమంపై శనివారం బాధ్యులకు శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్ ద్వారా నింపిన పత్రాలను విద్యార్థులతో పరిశీలించి సబ్మిట్ కొట్టాలన్నారు. తప్పులు జరిగితే సోక్షన్ ఇంచార్జీలు, హెచ్ఎంలు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్రకుమార్, డీసీఈబీ సెక్రెటరీ రమేష్‌శెట్టి, ఎస్ఓలు నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

మాగనూర్, కృష్ణా మండలాల్లోని పాఠశాలలను డీఈఓ మహ్మద్‌అబ్దుల్ ఘనీ, సీఎంఓ రాజేంద్ర కుమార్ శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ మీటింగ్‌ను తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఎస్వో రాధిక, హెచ్ఎం సీ నాగరాజ్, సీఆర్‌పీలు అమీన్ రెడ్డి,రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

అగ్రనేతలొస్తున్నారు..

- నేడు సీఎం కేసీఆర్ రాక
- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో సభలు
- ఇదే రోజు 'పేట'కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా..
- రేపు లేదంటే 22న అచ్చంపేటకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- 21న నాగర్‌కర్నూల్‌కు పీసీసీ చీఫ్ రేవంత్

కేసీఆర్ : తొలుత అలంపూర్.. చివరగా కల్వకుర్తి

సీఎం కేసీఆర్ ఆదివారం హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి ముందుగా అలంపూర్ నియోజకవర్గం శాంతినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడనున్నారు. సభ ఒంటి గంటకు ప్రారంభం కానున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆయన అక్కడి నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు కొల్లాపూర్, ఆ తర్వాత మూడు గంటలకు నాగర్ కర్నూల్, చివరగా నాలుగు గంటలకు కల్వకుర్తి సభల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. కొల్లాపూర్‌లో సింగోటం చౌరస్తా, నాగర్‌కర్నూల్‌లో జిల్లా కేంద్ర సమీపంలోని ఉయ్యాలవాడ శివారు మైదానం, కల్వకుర్తిలో పట్టణం నుంచి మహబూబ్‌నగర్‌కు పోయే దారిలో ఉన్న మైదానంలో సభలకు ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల్లో సభా ప్రాంగణం సమీపంలోనే హెలీప్యాడ్‌లు సిద్ధం చేశారు.

సాక్షి ప్రతినిధి, మహబూబ్‌నగర్: ఉమ్మడి జిల్లాలో ఎన్నికల సందడి ఊపందుకుంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచారాలతో హోరెత్తిస్తుండగా.. ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు పాల మూరు బాట పట్టడంతో మరింతగా రాజకీయ వేడి రాజుకుంది. ఇప్పటికే బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీ ఆర్ పలు నియోజకవర్గాలను చుట్టేయగా.. మరోమారు రానున్నారు. ఆదివారం నాలుగు (అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకురి) నియోజకవర్గాల్లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడనున్నారు. ఇదే రోజు నారాయణపేటకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. ఆ పార్టీ నారాయణపేట, మక్తల్, దేవరకద్ర, కొడంగల్ అభ్యర్థులు రతంగ్ పాండురెడ్డి, జలంధర్‌రెడ్డి, కొండా ప్రశాంత్‌రెడ్డి, బంటు రమేష్‌కు మద్దతుగా నిర్వహించనున్న సభలో ప్రసంగించనున్నారు. సోమవారం లేదంటే 22న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అచ్చంపేటలో నిర్వహించనున్న బహిరంగసభలో పాల్గొననున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాగర్‌కర్నూల్‌కు 21న కుదరకపోతే ఆ తర్వాత రెండు, మూడు రోజుల్లో రానున్నట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 22న సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్, కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో నిర్వహించనున్న సభలకు హాజరుకానున్నా రు. ఇలా వరుస సభల నేపథ్యంలో పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నం కాగా.. ఆయా పార్టీలకు చెందిన నేతలను సభ ఏర్పాట్లలో తలమునకలయ్యారు.

- బీజేపీ ఆధ్వర్యంలో నారాయణపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సకల జనుల విజయ సంకల్ప సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. ఈ మేరకు సింగారం చౌరస్తా సమీపంలో హెలీప్యాడ్ ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి ఆయన కాన్వాయ్‌లో వేదిక వద్దకు చేరుకోనున్నారు. నాలుగు ఎకరాల మైదానంలో నిర్వహించే సభకు సుమారు 50 వేల మంది వస్తారని అంచనా వేసిన పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నట్లు వారు చెబుతున్నారు.

20 లేదంటే 22: అచ్చంపేటకు అగ్రనేత రాహుల్..

ఈ నెల 20వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గానికి కాంగ్రెస్ అగ్రనేత రానున్నారు. ఆ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణకు మద్దతుగా నిర్వహించనున్న సభలో ఆయన మాట్లాడనున్నారు. ఈ మేరకు అచ్చంపేట–శ్రీశైలం రోడ్డులో నడింపల్లి వై జంక్షన్ సమీపంలోని మైదానంలో సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాహుల్ బిజీ షెడ్యూల్ నేపథ్యంలో 20న వీలుకాకుంటే 22న వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Aelleni Sudhakar Rao**
1-8-22/A/1, Kollapur, Nagarkurnool district, Telangana - 509102

Name of political party : **BJP (Bharatiya Janata Party)**
Name of Election : General election to the legislative assembly of Telangana state. **KOLLAPUR - 85**

I, Aelleni Sudhakar Rao, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents.

Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and Status of Case	Section (S) of Acts concerned and brief description of offence(S)
1	COURT OF 2ND CLASS EXECUTIVE MAGISTRATE AT PEDDAKOTHAPALLY	04/2022 Bind Over	SECTION 151 OF CR. P. C Protested against the arrest of BJP state leader Mr. Bandi Sanjay. case was filed to arrest as a preventive measure for participating in a protest.
2	COURT OF JUDICIAL FIRST CLASS MAGISTRATE AT KOLLAPUR	74/2021 Under Trail	SECTION 188, 34 OF IPC, 30 PA- 1861. Conducted a dharna while the election code was in place. government permission for the said dharna had not been taken.
3	COURT OF JUDICIAL FIRST CLASS MAGISTRATE AT KOLLAPUR	90/2021 Acquittal	SECTIONS 448, 353, 188 OF IPC R/W 34 OF IPC. Section 135 of Indian electricity act 2003 Participated in a dharna using electricity by forcibly entering Rythu Vedika. Case was registered for alleged trespassing and obstruction of duty.
4	COURT OF 2ND CLASS EXECUTIVE MAGISTRATE (TAHSASILDAR) AT KOLLAPUR	211/2020 Bind Over	SECTION 151 OF CR.P.C. Gathered in a group near NTR chourastha to discuss about KLI pump (Ellur) which was facing technical issues. I was arrested and taken into custody as a preventive measure.
5	COURT OF 2ND CLASS EXECUTIVE MAGISTRATE (TAHSASILDAR) AT KOLLAPUR	207/2020 Bind Over	SECTION 151 OF CR. P. C Gathered in a group near MGKLI project in Ellur to discuss on what can be done about KLI pump which was facing technical issues. I was arrested and taken into custody in order to prevent any further alleged violations.
6	COURT OF JUDICIAL FIRST CLASS MAGISTRATE AT KOLLAPUR	183/2020 Under Trail	SECTIONS 188, 269, 270 OF IPC. Performed dharna named "jala deeksha" to protest water theft (jala- dhopidi) in Pothireddy-padu project. Case was registered for gathering people and allegedly violating covid-19 protocols.
7	COURT OF HONORABLE VI ADDL METROPOLITAN MAGISTRATE CUM VI AJCJ AT LB NAGAR, RACHAKONDA	CC/5834/2020 Under Trail	SECTIONS 188,269,353 OF IPC, 51(B) DMA, 3 PDPPA Gathered farmers and public to support mango farmers of Kollapur area. Case was registered for allegedly violating covid-19 lockdown rules and allegedly causing damage to government property by forcibly entering Kothapet fruit market.
8	COURT OF JUDICIAL FIRST CLASS MAGISTRATE AT KOLLAPUR	88/2018 Compounded	SECTION 188 OF IPC 30 PA -1861. During election campaign for the 2018 assembly elections of Telangana, one of my meeting overran and went beyond the permitted time of 10:00pm. Case was registered for violating election rule of ending canvassing by 10:00pm.
9	COURT OF JUDICIAL FIRST CLASS MAGISTRATE AT NAGARKURNOOL	232/2018 Under Trail	SECTIONS 188,341 R/W 34 OF IPC Carried out a bike rally from Kollapur to Nagarkurnool demanding railway line for connecting Kalwakurthy to Nandyala highway connecting Kollapur. Case was filed for not obtaining proper permission.
10	COURT OF HONORABLE VIII METROPOLITAN MAGISTRA TE CYBERABAD AT RAJENDRANAGAR	36/2018 Under Trail	SECTIONS 420, 447, 427 OF IPC Owner sold me a land that was already sold to another party. I purchased the property without knowing that it was a double registration. The initial person who bought the land filed a complaint against me.

నగదు సీజ్



కృష్ణా చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన నగదుతో పోలీసులు

నారాయణపేట రూరల్: నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శనివారం చేపట్టిన పోలీసుల తనిఖీల్లో రూ.9లక్షల 43వేల నగదు పట్టుబడినట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. మక్తల్‌లో రూ.80వేలు, దామరగిద్దలో రూ.2లక్షల 50వేలు, కృష్ణాలో రూ.2లక్షల 30వేలతో పాటు నారాయణపేటలో రూ.2లక్షల 83వేల నగదు పట్టుకుని గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించినట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

కొత్తకోట రూరల్: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ చెక్ పోస్టు వద్ద దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు ఎమ్మెల్యే సహకరించారు.



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

ఎన్నికల సిత్రాలు..



'గుర్తు'ంచుకో.. అండగా ఉంటా..

మహబూబ్‌నగర్ సెగ్మెంట్‌లోని హన్వాడ మండలం డాక్యానాయక్ తండాలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. - హన్వాడ

గిరిజనులతో మమేకమై..

నారాయణపేట సెగ్మెంట్‌లోని కోయిలకొండ మండలం ఉబ్బడితండాలో కాంగ్రెస్ అభ్యర్థి చిట్టెం పర్ణికారెడ్డి గిరిజన వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. - కోయిల్‌కొండ





పాత్రలు శుభ్రం.. ఓటర్లకు గాలం

దేవరకద్ర సెగ్మెంట్‌లోని కొత్తకోట మండలం కానాయపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు వంట పాత్రలు శుభ్రం చేసి ఓట్లను అభ్యర్థించారు. - కొత్తకోట రూరల్

స్వర్ణకారుడి నైపుణ్యం



కపిలవాయి గోపీచారి



840 గ్రాముల బంగారంతో తయారు చేసిన వరల్డ్ కప్

అమ్రాబాద్: అమ్రాబాద్‌కు చెందిన కపిలవాయి గోపీచారి స్వర్ణకారుడు ఆదివారం జరిగే క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ సందర్భంగా శనివారం 840 మిల్లీగ్రాముల బంగారంతో ప్రపంచకప్, పిచ్, వికెట్లు తయారు చేసి భారత్ ప్రపంచకప్ గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తక్కువ బంగారంతో కప్ తయారు చేసి దేశంపై మమకారం చాటుకున్నాడు. 2019లో చంద్రయాన్-2, గతంలో స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాలతో పాటు, బతుకమ్మ, తెలుగుభాషా దినోత్సవాల సందర్భంగా అతి తక్కువ బంగారంతో జాతీయ జెండాలు, రథం, చంద్రయాన్–3 పరికరాలను తయారు చేసి దేశంపై మమకారం చాటుకుంటూ వృత్తిలో తన నైపుణ్యాన్ని కనబరుస్తున్నాడు.

వైభవంగా సాగిన అలంకారోత్సవం

- వేడుకగా కురుమూర్తిరాయుడి ఆభరణాల ఊరేగింపు
- స్వాగతం పలికిన సంస్థానదీశులు
- మార్మోగిన గోవింద నామస్మరణ

స్వర్ణకాంతుల్లో కాంచనగుహ



ఆభరణాలను పూజారులకు అందిస్తున్న అధికారులు

చిన్నచింతకుంట/మదనాపురం/ఆత్మకూర్: అమ్మాపురం కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం అలంకారోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆత్మకూర్‌లోని ఎస్‌బీఐ లాకర్‌లో భద్రపర్చిన స్వామి, అమ్మవార్ల ఆభరణాలకు జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, దేవాదాయశాఖ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోలీసు భద్రత నడుమ మదనాపురం మండలం కొత్తపల్లి, దుప్పల్లి మీదుగా చిన్నచింతకుంట మండలం అమ్మాపురంలోని ముక్కెర వంశీయులు రాజా శ్రీరాంభూపాల్ నివాసానికి తీసుకొచ్చారు. అక్కడ ఆనవాయితీ ప్రకారంప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి గ్రామానికి చెందిన నంబి వంశీయులు ఆభరణాలను తలపై మోసుకొని అంబోరు మధ్య కాలినడకన కురుమూర్తి కొండకు చేర్చారు.

ప్రధాన అర్చకుడికి ఆభరణాల అందజేత..

ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి అధికారుల సమక్షంలో స్వామివారి ఆభరణాలను ప్రధాన అర్చకుడు వేంకటేశ్వరాచార్యులకు అందజేశారు. ఆయన వాటితో స్వామివారి మూల విగ్రహాన్ని చూడముచ్చటగా అలంకరించారు. దీంతో కాంచనగుహ స్వర్ణకాంతులీనింది. కార్యక్రమంలో కర్ణాటకలోని కోలార్ ఎంపీ మునుస్వామి, ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు ప్రదీప్‌కుమార్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు బ్యాంకు వద్ద ఆభరణాల ఊరేగింపు



అప్పంపల్లిలో తలియకుండ ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు



ఆభరణాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న నంబి వంశస్తులు

వైభవంగా తలియకుండ ఉత్సవం

చిన్నచింతకుంట మండలంలోని అప్పంపల్లిలో తలియకుండ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని నెల్లి వంశస్తులు తమ ఇంటి నుంచి పూలమాలను తలియకుండ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ శాలివాహనులతో కలిసి ప్రత్యేక పూజల అనంతరం మేళతాళాల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం చిన్నవడ్డేమాన్‌లోని ఉద్దాల మండపానికి తరలించారు.

అమరచింత నుంచి పట్టువస్త్రాల ఊరేగింపు..



పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న పద్మశాలీలు

అమరచింత: అలంకారోత్సవం సందర్భంగా కురుమూర్తిస్వామితో పాటు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు శనివారం అమరచింత పద్మశాలీ కులస్తులు తరలివెళ్లారు. 15 రోజులుగా నిష్ఠతో మగ్గంపై తయారుచేసిన పట్టువస్త్రాలకు శనివారం స్థానిక భక్తమార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన ఏర్వ వెంకటేశ్ గ్రామం నుంచి ఆత్మకూర్ ఎస్‌బీఐ వరకు తలపై పెట్టుకొని కాలినడకన తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆలయం వరకు ఆభరణాలతో పాటు పట్టువస్త్రాలు వాహనంలో తరలించారు. ఊరేగింపులో పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవరకొండ లచ్చన్న, మేర్వరాజు, తాటికొండ వెంకటస్వామి, క్యామ భాస్కర్, పారుపల్లి శ్రీనివాసులు, మహంకాళి చంద్రమోహన్, మహంకాళి విష్ణు, పగడాకుల లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు ఉద్దాల మహోత్సవం



పాదుకల తయారీలో చిన్నవడ్డెమాన్ వాసులు

చిన్నచింతకుంట: కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం ఆదివారం జరగనుంది. ఈ వేడుకకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉద్దాల మండపం వద్ద, జాతర మైదానంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పల్లమరిలో ప్రత్యేకంగా తయారు చేసిన చాటను గ్రామస్తులు ట్రాక్టర్‌పై ఊరేగింపుగా చిన్నవడ్డేమాన్‌లోని ఉద్దాల మండపానికి తీసుకొస్తారు. పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాటలో ఉంచి అప్పంపల్లి ఊకచెట్టు వాగు, పొలాల మీదుగా తిర్మలాపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకొస్తారు. అక్కడ సమీప గ్రామాల భక్తులు పాదుకలను దర్శించుకొని పూజలు చేసిన తర్వాత కురుమూర్తి గుట్టకు తరలిస్తారు.

ఉద్దాల తయారీలో..

ఉద్దాల తయారీకి చిన్నవడ్డెమాన్‌లోని 60 దళిత కుటుంబాలకు చెందిన 40 మంది యువకులు, వృద్ధులు పాల్గొన్నారు. కార్తీక అమావాస్య నుంచి ఏడురోజుల పాటు మద్యం, మాంసం వీడి ఒంటిపూట భోజనం చేస్తూ నిష్ఠతో స్వామి, అమ్మవార్ల పాదుకలను తయారు చేస్తారు. పాదుకల తయారీకి ఆవు చర్మం, వన్నెలాకు తగురము, పచ్చపూసలు, టేస్‌పోగులు, తగ్గి, వైనం, రేషం, పట్టు తదితర వాటిని వినియోగిస్తారు.